# బూడిదిగడ్డపై భూ రాబందులు.







**హైదరాబాద్**

పాతబస్తీలో సర్కారీ భూములపై రాబందులు కన్నేశాయి. కోట్లాది రూపాయల విలువ చేసే బూడిదిగడ్డపై వాలిపోయాయి. ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే చాలు.. అక్రమార్కులు గద్దల్లా వాలిపోతున్నారు. కోట్ల రూపాయల విలువైన భూమి అన్యాక్రాంతమవుతున్నా అధికారులు పట్టించుకోవడం లేదు. పైగా భూ కబ్జాదారులకే వత్తాసు పలుకుతున్నారు. రాజకీయ పలుకుబడి, ఉన్నతాధికారుల అండదండలతో హైదరాబాద్ జిల్లా బండ్లగూడ మండలం కందికల్ గ్రామ రెవెన్యూ పరిధిలో 1. 20 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జాకు గురైంది.ఈ భూమి విలువ రూ. 50 కోట్ల వరకు ఉంటుంది. బూడిది గడ్డ సర్కారు భూమిని కాపాడాలని భాగ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు ఇటీవల ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. అయినా ఇప్పటి వరకు అధికారులు పట్టించుకున్న దాఖలాలు లేవు. ప్రభుత్వ భూములు కాపాడాల్సిన అధికారులే కబ్జాదారులకు వత్తాసు పలుకుతున్నారు. రియల్టర్ నుంచి పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్న అధికారులు చూసీ చూడనట్లు వ్యవహరిస్తున్నారన్న వాదలనలు బలంగా వినిపిస్తున్నాయి. ఏళ్ల నాటి ప్రభుత్వ భూమి చూస్తుండగానే అన్యాక్రాంతం అవుతుందంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కబ్జాదారుడి చెర నుంచి భూమిని కాపాడేందుకు తీవ్ర ప్రయత్నం చేస్తున్నారు. కబ్జాదారుడు రౌడీలను కాపలాగా పెట్టి రాత్రి.. రాత్రి జేసీబీలతో బూడిదిగడ్డను చదును చేస్తున్నాడు. తాతల నాటి నుంచి ప్రభుత్వ భూమిగా ఉన్న స్థలాన్నికాజేసేందుకు పాతబస్తీలో స్థిరపడ్డ ఓ భూ కబ్జాదారుడు కబ్జా చేస్తుంటే అధికారులు చర్యలు తీసుకోకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందిని స్థానికులు వాపోతున్నారు.

**సర్కారీ భూములన్నీ సెటిలర్ చేతిలోనే కబ్జా..!**

పాతబస్తీ బండ్లగూడ మండలం కందికల్ గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబర్ 261లో 1. 20 ఎకరాల (పటేల్ నగర్ బూడిదిగడ్డ) ప్రభుత్వ భూమి ఉంది. ఈ భూమిపై పాతబస్తీలో స్థిరపడ్డ సదురు కబ్జాదారుడి కన్నుపడింది. ఈ భూమిని ఎలాగైనా కాజేయాలని సకల ప్రయత్నాలు చేశాడు. 1953-54 నుండి భూ రికార్డులలో ప్రభుత్వ భూమిగా నమోదై ఉంది. తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక ఈ భూమిని రెవెన్యూ శాఖ ప్రభుత్వ కార్యాలయాల ఏర్పాటు కోసం టీఎస్ నెంబర్ 25, బ్లాక్ -హెచ్. వార్డు నెంబర్ 272 గా మార్పు చేసి జీహెచ్ఎంసీకి అప్పగించింది. ఇక అప్పటి నుంచి ప్రభుత్వ భూమి జీహెచ్ఎంసీ ఆధినంలోకి వచ్చింది. దీంతో ఈ స్థలాన్ని జీహెచ్ఎంసీ అధికారులు చెత్త డంపింగ్ యార్డుగా ఉపయోగించారు. పాతబస్తీలోని చెత్తను ఇక్కడ డంప్ చేసి రీసైకింలింగ్ చేసేవారు. ఇక అప్పటి నుండి ఇక్కడ చెత్త, బూడిది పేరుకుపోయి పెద్ద బూడిది గడ్డగా మారడంతో దీని పేరు అప్పటి నుండి బూడిదిగడ్డగా మారింది. కొంత కాలం తరువాత స్థానికుల నుండి అభ్యంతారులు వ్యక్తం కావడంతో జీహెచ్ఎంసీ అధికారులు ఇక్కడ చెత్తను డంపింగ్ చేయడం నిలిపివేశారు. అప్పటి నుండి ఈ స్థలాం ఖాళీగా ఉంది. ఇదే అదునుగా బూడిదిగడ్డ ప్రభుత్వ స్థలంపై కన్నేసిన సెటిలర్ భూ కబ్జాదారుడు బల్దియా అధికారులను లోబరుచుకుని ప్లాట్‌లు చేసి విక్రయించేందుకు ప్రతి రోజు రాత్రి జేసీబీలతో భూమిని చదును చేస్తున్నాడు.

**పట్టించుకోని అధికారులు..?**

ప్రభుత్వ స్థలం కబ్జాకు గురవుతున్నా.. రెవెన్యూ అధికారులుగా, జీహెచ్ఎంసీ అధికారులు గానీ పట్టించుకోకపోవడంపై స్థానికులు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. దాదాపు రూ. 50 కోట్లకు పైగా విలువైన ప్రభుత్వ స్థలం అన్యాక్రాంతం అవుతున్నా.. అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల బూడిదిగడ్డ ప్రభుత్వ స్థలాన్ని కాపాడి ప్రజా అవసరాల కోసం ఉపయోగించేందుకు ప్రభుత్వ కార్యాలయాలు నిర్మించాలని భాగ్యనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు ప్రజావాణిలో కూడా ఫిర్యాదు చేశారు. అయినా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో భారీ మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు అనుమానాలు వ్యక్తవమవుతున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి బూడిదిగడ్డ ప్రభుత్వ భూమిని కాపాడి, భూకబ్జాదారుడిపై ల్యాండ్ గ్రాబింగ్ కేసులు నమోదు చేసి చట్టరిత్యా చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

# ప్రమాదకరంగా ఆర్.ఆర్ మసాలా సమీపంలో జల్ పల్లి బ్రిడ్జి

రోడ్డు ఇరుకుగా ఉండి
కల్వర్టు వద్ద రక్షణ
దిమ్మెలు లేకపోవడంతో పొంచి ఉన్న ప్రమాదం





**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య** జీహెచ్ఎంసీ, జల్ పల్లి సర్కిల్ పరిధిలోని జల్ పల్లి దేసీ ధాబా నుంచి జల్ పల్లి కమాన్ వరకు రాకపోకలు సాగించే సమయంలో రాత్రిపూట ఆర్ఆర్ మసాలా సమీపంలో ఉన్న కల్వర్టుపై బుధవారం రాత్రి వెళ్తున్న ఓ కారు కల్వర్టు వద్ద కల్వర్టులకు ఇరువైపులా రక్షణ దిమ్మెలు (రెయిలింగ్) ల లేకపోవడంతో అదుపుతప్పి పడిపోయి ఆ కార్ డ్రైవర్ తృటిలో ప్రాణాలు రక్షించుకున్నాడు. గతంలో ఇద్దరు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. కొన్నేళ్లుగా ఇలాంటి ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి. అనేక మంది ప్రాణాలు కోల్పోతున్నా కనీస రక్షణ చర్యలు తీసుకోకపోవడం సంబంధిత శాఖల నిర్లక్ష్యం ఏ స్థాయిలో ఉందో అర్థం అవుతోంది. ఇప్పుడు ఏండ్ల క్రితం నిర్మించిన బ్రిడ్జి శిథిలావస్థకు చేరుకోవడం, అధికారులు బ్రిడ్జి నిర్మాణం ఏర్పాటు చేయకపోవడంతో తో ప్రత్యామ్నాయ మార్గాలు ఉన్నా ప్రయాణించే సమయం ఎక్కువ పడుతుండడంతో గతి లేక రహదారులు ప్రజలు ప్రయాణించి ప్రాణాలమీదకు తెచ్చుకుని ప్రయాణిస్తున్నారు.

**పూర్తిగా వాగుగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు పడ్డ ప్రయాణికులు**

గతంలో చిన్నపాటి బ్రిడ్జి ఉండి పూర్తి గా వాగు ఉడడడంతో వర్షాకాలం వచ్చిన ప్రతి సంవత్సరం వాగు ముంపున గురై 3 నెలలు రాకపోకలు ఆగిపోయేవి. ఈ రహదారులో వెళితే 2 కిలోమీటర్లు ప్రయాణించి 30 కాలనీలకు సంబంధించిన ప్రజలు జల్ పల్లి మున్సిపల్ కార్యాలయానికి రాకపోకలు సాగించేవారు. కల్వర్టు వద్ద ముంపునకు గురి కావడంతో జల్పల్లి కమాన్ నుంచి నుంచి మామిడిపల్లి వెంకటేశ్వర స్వామి దేవాలయం సమీపం నుండి జల్ పల్లి కి అదనంగా 10 కిలోమీటర్లు ప్రయాణించేవారు సమయం ఎక్కువగా పడుతుండేది. గతంలో ఎంపీటీసీగా పనిచేసిన షేక్ అఫ్జల్ అనే వ్యక్తి మున్సిపల్ అధికారులతో కొట్లాడి గత 6 సంవత్సరాల క్రితం 2 లక్షల నిధులు తీసుకొచ్చి ఆ వాగులో పెద్ద పెద్ద బండ రాళ్ళు నింపి రహదారిలో ప్రయాణించే విధంగా చర్యలు తీసుకున్నారు. కానీ కాల్వకు ఇరువైపులా ఎలాంటి కల్వర్టులు కట్టకపోవడంతో ప్రమాదాలు జరుగుతున్నాయి.

**లోపాలే ప్రాణాల మీదకు వస్తున్నాయి**

రెండువైపులా సరిహద్దులు తెలిపేలా గైడ్ పోస్టులు, బ్రిడ్జిని, కల్వర్టును ఆనుకొని చెరువు ఉండడంతో నీటి మట్టాన్ని సూచించే ఫ్లడ్ గేజ్‌లు ఉండటం లేదు. కల్వర్టు వద్దా రక్షణ దిమ్మలు లేవని జాగ్రత్తగా వెళ్లాలని తెలిపే సిగ్నల్? బోర్డులే కానరావు. రాత్రి సమయాల్లో కూడా నీటి మట్టం గుర్తించేలా ప్రయాణికులకు వెంటనే తెలిసేలా రేడియం స్టిక్కర్లు ఏర్పాటు చేయాల్సి ఉండి కూడా అటువంటి ఏర్పాటు చేయలేదు. రహదారులు మాత్రం వెడల్పుగా ఉండి కాలువ ప్రాంతానికి చేరుకోగానే బ్రిడ్జి వద్ద కొంత ఇరుకుగా ఉండటంతో ప్రమాదాలకు అవకాశం ఎక్కవగా ఉంటోంది. చెరువుల్లోకి ప్రమాదవశాత్తు కార్లు చొచ్చుకుపోయి అనేక మంది ప్రాణాల మీది తెచ్చుకున్నారు. జిల్లా స్థాయిలో ఆర్ అండ్ బీ, రవాణాశాఖ తదితర శాఖల అధికారులతో ఉండే రోడ్డు సేఫ్టీ కమిటీలు ఇలాంటి ప్రమాదాలపై అధ్యయనం చేసి వాటి నివారణకు కృషి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

**ఈ కాలువ వద్ద ఎత్తైన నూతనంగా బ్రిడ్జిని నిర్మించాలి**

ప్రమాదకరంగా ఉన్న లో లెవల్ కల్వర్టును ఎత్తుగా నిర్మించేందుకు ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేయాలి. ఈ కల్వర్టు నుంచి సుమారు 30 కాలనీలకు సంబంధించిన ప్రజలు రాకపోకలు కొనసాగిస్తున్నారు. కల్వర్టు కు ఇరువైపులా రక్షణ దిమ్మెలు లేవు. కల్వర్టు కుంగి పోవడంతో ప్రమాదం పొంచి ఉంది. ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం ఈ కల్వర్టు నిర్మాణానికి అవసరమయ్యే నిధులను మంజూరు చేయించి బ్రిడ్జిని ఎత్తుగా ఏర్పాటు చేయాలని ప్రయాణికులు, ప్రజలు కోరుతున్నారు.

## రూ.5 వేల ఆర్థిక సాయం అందించిన వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగష్టు13 2026**మోత్కూర్ మున్సిపల్ పరిధిలోని కొండగడప గ్రామంలో ఇటీవల కోతుల దాడి తీవ్రంగా గాయపడిన ఐదేళ్ల బాలుడు యశ్వంత్‌ను గురువారం మున్సిపల్ వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న ఆయన, బాధిత కుటుంబానికి రూ.5,000 ఆర్థిక సాయం అందజేసి కొండంత మనోధైర్యాన్ని నింపారు.ఈ సందర్భంగా వైస్ చైర్మన్ పల్లెర్ల వెంకన్న గుప్తా మాట్లాడుతూ... పట్టణంతో పాటు విలీన గ్రామాల్లో తీవ్రంగా ఉన్న కోతుల బెడదకు తక్షణమే శాశ్వత పరిష్కారం చూపుతామని స్పష్టమైన హామీ ఇచ్చారు. ప్రజలకు, ముఖ్యంగా చిన్న పిల్లలకు కోతుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా మున్సిపల్ పరిధిలో ప్రత్యేక చర్యలు చేపడతామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ కొండా శోభ-సోమల్లు, కారుపోతుల వెంకన్న గౌడ్, మున్సిపల్ కమిషనర్ జి. నర్సయ్య, మాజీ సర్పంచ్ లింగం యాదవ్, స్థానిక నాయకులు దండేబోయిన వెంకన్న, సుదగాని యాదగిరి, సుదగాని రాములు మరియు మున్సిపల్ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ఏఎంసీ డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే మందుల సామెల్



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగష్టు13 2026** మోత్కూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డికి కాలుకు గాయమైన విషయం తెలుసుకున్న తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామెలు గురువారం ఆయనను పరామర్శించారు. మోత్కూరులోని శ్రీనివాస్‌రెడ్డి నివాసానికి చేరుకున్న ఎమ్మెల్యే, ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.గాయానికి సంబంధించిన వివరాలను, పొందుతున్న చికిత్సను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే మందుల సామెల్... శ్రీనివాస్‌రెడ్డి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## హోటల్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఇంటికి వెళ్లి వస్తానని వెళ్లి అదృశ్యం



**మన తొలివెలుగు, మహేశ్వరం ప్రతినిధి ముత్తయ్య (13 ఆగస్ట్ 2026)** హోటల్లో పనిచేస్తున్న ఓ వ్యక్తి ఇంటికి వెళ్లి వస్తానని హోటల్ యజమాని వద్ద డబ్బులు తీసుకుని వెళ్లి అదృశ్యమైన సంఘటన పహాడీషరీఫ్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.ఎస్సై దయాకర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం వికారాబాద్ చెందిన కొండయ్య హై(46) ఆ గ్రామానికి చెందిన భీమయ్య గౌడ్‌తో కలిసి మే నెల 22న పోలీస్ స్టేషన్ పరిధిలోని తుక్కుగూడకు వచ్చారు. అక్కడే శివ బాలాజీ హోటల్‌లో పని చేస్తున్నారు. ఇద్దరూ శివ బాలాజీ హోటల్‌లోనే పని చేస్తూ అక్కడే నివసిస్తున్నారు. గత నెల 24న భీమయ్య గౌడ్‌కు ఏదో పని ఉండటంతో అతను గ్రామానికి వెళ్లాడు, అతని సోదరుడు శివ బాలాజీ హోటల్‌లో ఉన్నాడు. అతని సోదరుడు ఫిర్యాదిదారునికి ఫోన్ చేయకపోవడంతో 13న ఫిర్యాదిదారుడు పెద్ద రాములు శివ బాలాజీ హోటల్‌కు వచ్చాడు. హోటల్ యజమాని మల్లేష్ అతనికి తెలియజేస్తూ, 25న కొండయ్య జీతం తీసుకుని గ్రామానికి వెళ్తున్నానని చెప్పి ఇక్కడి నుండి వెళ్లిపోయాడని చెప్పాడు. కానీ కొండయ్య తన గ్రామానికి వెళ్లలేదు. అతని దగ్గర ఫోను కూడా లేదు. అతని కోసం కుటుంబ సభ్యులు పలుచోట్ల వెతికినా ఆచూకి లభించలేదు. అదృశ్యమైన వ్యక్తి అన్న పెద్ద రాములు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## మోత్కూరు మండల ఎలక్ట్రిషన్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక





**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగష్టు13 2026**ఎలక్ట్రీషియన్ యూనియన్ మోత్కూర్ మండల నూతన కమిటీని గురువారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎలక్ట్రిషన్ కమిటీ సభ్యులు సమావేశమై పాలు తీర్మానాలు చేసుకొని నూతన కమిటీ ఎన్నుకున్నట్టు విలేకరులకు తెలిపారు. అధ్యక్షునిగా కొణతం మహేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పుట్టపాక నర్సింహ, ఉపాధ్యక్షునిగా చామకూరి వెంకటేష్, కోశాధికారిగా ఏశబోయిన అశోక్, గౌరవాధ్యక్షులుగా యంపల్ల ప్రభాకర్ రెడ్డి, తొట్ల యాదగిరి, కార్యవర్గ సభ్యులుగా సిహెచ్.స్వామి, బోయిని వెంకన్న, అన్నెపు గోపి, ఎ.శేఖర్ ఎన్నికయ్యారు.

## మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో మానవత్వాన్ని చాటుకున్న పూర్వ విద్యార్థులు



**మన తొలివెలుగు మోత్కూర్ ప్రతినిధి పబ్బు ప్రవీణ్ ఆగష్టు13 2026** భర్తను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న స్నేహితురాలికి తోటి స్నేహితులు అండగా నిలిచారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మున్సిపల్ కేంద్రానికి చెందిన ఎస్ఎస్సి బ్యాచ్ స్నేహితురాలు బొడ్డుపల్లి రజిత భర్త సంతోష్ కుమార్ ఇటీవల మృతి చెందగా రజిత స్నేహితులు మోత్కూర్ హైస్కూల్ 2002-03 ఎస్ఎస్ సీ బ్యాచ్ స్నేహితులు తలా కొంత వేసుకుని రూ.లక్ష సేకరించారు. గురువారం స్నేహితులు రజిత కుటుంబాన్ని పరామర్శించి మనోధైర్యం కల్పించి రూ.లక్ష ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్నేహితులు ముశం ఉపేంద్ర, చింతల హేమలత, బత్తిని విజయ, బొడ్డుపల్లి గీత, జినుకల సంగీత, ఎండి.కమురున్నిసా,బద్దం మహేశ్వరి, ఎరసానిపల్లి జయలక్ష్మీ, అవిశెట్టి యాదగిరి, కూరెళ్ల కృష్ణ, తేరాల కృష్ణ, ఓర్సు గోపాల్, బోయిని వెంకటేష్, బుశిపాక బందయ్య, గనగాని మహేష్, పానగంటి సంతోష్, కూసంపల్లి శ్రీను, చింత నర్సింహ, కట్టెకోల యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

